# జిల్లాలో... ముగిసిన

# 'మీకోసం'



**జిల్లా వాసులకు బాబు కృతజ్ఞతలు**

**అభిమానుల కోలాహలం**

ఖమ్మం, న్యూస్‌టుడే

**జి**ల్లాలో రెండు రోజుల మీకోసం రథయాత్ర విజయవంతంగా ముగిసింది. తెదేపా అధినేత చంద్రబాబుకు గ్రామాల్లో అభిమానులు, పార్టీ కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. రెండోరోజున బల్లేపల్లి నుంచి మొదలైన రథయాత్ర కోయచలక, చిమ్మపురం, పాపటపల్లి మీదుగా బర్లగూడెం, పొన్నెకల్లు మీదుగా

మిగతా 8వ పేజీలో



# రాగద్వేషాలు లేవు

**అందరికీ అవకాశాలిస్తా..**

**పార్టీని బలోపేతం చేయండి**

**తమ్ముళ్లతో తెదేపా అధినేత చంద్రబాబు**

ఖమ్మం రూరల్, అర్బన్, న్యూస్‌టుడే

**'మీ** భవిష్యత్తు ఎలా ఉండాలో నాకు వదిలిపెట్టండి. ఎవరెవరికి ఎలా ఎక్కడ స్థానం కల్పించాలో అలా ప్రాధాన్యతనిస్తా. మీరు పార్టీని బలోపేతం చేయడంపై దృష్టి సారించండి. కుట్రలు, కుతంత్రాలు చేయాల్సిన పనిలేదు. నాకు రాగద్వేషాలు లేవు. అందరూ కావాలి.' ఇదీ తెదేపా అధినేత చంద్రబాబు ఆ పార్టీ జిల్లా కమిటీని ఉద్దేశించి చేసిన ప్రసంగం. ఖమ్మం అర్బన్ మండలం చిమ్మపూడి సమీపంలోని ఓ తోటలో భోజనానంతరం తెదేపా జిల్లా కమిటీ సభ్యులతో ఆయన మంగళవారం సాయంత్రం సమావేశం నిర్వహించారు. ఆర్థిక సంస్కరణలు, జిల్లా రాజకీయాలు,

మిగతా 8వ పేజీలో